रजिस्ट्री सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं २ | नई दिल्ली | बुधवार | ५ दिसम्बार, २००७/११ कार्तिक | खंण्ड १४ |
| No. 2 | New Delhi | Wednesday | 5 December, 2007/11 Kartika | Vol. 14 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 5 డిశంబర్, 2007/11 కార్తీక | సంపుటము14 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 5th December, 2007/11 Kartika, 1929 Sarvajith

The Translations in Telugu of the following namely:-

(1) The Employment Exchanges (Compulsory Notification of Vacancies) Act, 1959 (Act No. 31 of 1959; (2) The Prevention of Seditious Meetings Act, 1911 (Act No. 10 of 1911); (3) The Mussalman Wakf Act, 1923 (Act No. 42 of 1923); (4) The Departmental Inquiries (Enforcement of Attendance of Witnesses and Production of Documents) Act, 1972 (Act No. 18 of 1972); (5) The Authoritative Texts (Central Laws) Act, 1973 (Act No. 50 of 1973); (6) The Government Management of Private Estates Act, 1892 (Act No. 10 of 1892); and (7) The Drugs (Control) Act, 1950 (Act No. 26 of 1950) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా:-

(1) ఉపాధికల్పనా కేంద్రముల (ఖాళీల తప్పనిసరి అధిసూచన) చట్టము, 1959 (1959 లోని 31వ చట్టము); (2) దేశద్రోహ సభల నివారణ చట్టము, 1911 (1911 లోని 10వ చట్టము); (3) ముసల్మాను వక్ఫు చట్టము, 1923 (1923 లోని 42వ చట్టము); (4) శాఖాపరమైన పరిశీలనల (సాక్షులు హాజరగునట్లు, దస్తావేజులు దాఖలగునట్లు చేయు) చట్టము, 1972 (1972 లోని 18వ చట్టము); (5) ప్రాధికార పాఠముల (కేంద్ర శాసనములు) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము); (6) ప్రైవేటు ఎస్టేట్ల ప్రభుత్వ నిర్వహణ చట్టము, 1892 (1892 లోని 10వ చట్టము) మరియు (7) ఓషధుల (నియంత్రణ) చట్టము, 1950 (1950 లోని 26వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# శాఖాపరమైన పరిశీలనల (సాక్ష్యులు హాజరగునట్లు, దస్తావేజులు దాఖలగునట్లు చేయు) చట్టము, 1972

## (1972 లోని 18వ చట్టము)

(31 మే, 1972)

కొన్ని శాఖాపరమైన పరిశీలనలలో సాక్ష్యులు హాజరగునట్లును, దస్తావేజులను దాఖలగునట్లును చేయుటను గూర్చియు, అందుకు సంబంధించిన లేక వాటికి అనుషంగికమైన విషయములను గూర్చియు నిబంధనలు చేయుటకైన చట్టము

భారత గణరాజ్యపు ఇరువది మూడవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

1. (1) ఈ చట్టమును శాఖాపరమైన పరిశీలనల (సాక్ష్యులు హాజరగునట్లు దస్తావేజులు దాఖలగునట్లు చేయు) చట్టము, 1972 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, మరియు విస్తరణ.

(2) ఇది జమ్మూ కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

2. ఈ చట్టపు నిబంధనలు ఈ క్రింది వారికి సంబంధించి చేయబడిన శాఖాపరమైన పరిశీలనలన్నింటికి వర్తించును,- ఈ చట్టము వర్తించవలసినట్టి శాఖాపరమైన పరిశీలనలు.

(ఎ) సంఘ వ్యవహారములకు సంబంధించిన పబ్లికు సేవలలో గాని పదవులలో గాని నియమితులైన వ్యక్తులు;

(బి) సంఘ వ్యవహారములకు సంబంధించిన ఏదైన పబ్లికు సేవలోగాని పదవిలో గాని నియమితులై, ఈ క్రింది సేవలో లేక వేతనముపై ఉన్న వ్యక్తులు,-

(i) ఏదైన సంఘ రాజ్య క్షేత్రములోని ఏదేని స్థానిక ప్రాధికార సంస్థ;

(ii) కేంద్ర చట్టము ద్వారా లేక దాని క్రింద స్థాపించబడి, కేంద్ర ప్రభుత్వ స్వామ్యము లేక నియంత్రణ క్రింద నున్న ఏదేని కార్పొరేషను;

(iii) కంపెనీల చట్టము, 1956 యొక్క 617వ పరిచ్ఛేదపు భావపరిధిలో కేంద్ర ప్రభుత్వమునకు చెల్లించిన వాటా మూలధనము ఏబది ఒక్క శాతము కంటె తక్కువ కాకుండ ఉన్న, ఏదేని ప్రభుత్వ కంపెనీ లేక అట్టి ప్రభుత్వ కంపెనీకి అనుబంధమైయున్న ఏదేని కంపెనీ; 1956 లోని 1.

(iv) సంఘముల రిజిస్ట్రీకరణ చట్టము, 1860 క్రింద రిజిస్టరు చేయబడి కేంద్ర ప్రభుత్వ నియంత్రణకు లోబడియున్న, ఏదేని సంఘము. 1860 లోని 21.

3. ఈ చట్ట ప్రయోజనముల కొరకు,- నిర్వచనములు.

(ఏ) "శాఖాపరమైన పరిశీలన" అనగా, ఈ చట్టము వర్తించు ఏ వ్యక్తిపై నైనను నిజాయితీ లేకుండుటకు సంబంధించిన ఏదేని ఆరోపణను గూర్చి-



F.No 2

(i) పార్లమెంటు చేసిన ఏదేని శాసనము లేక దాని క్రింద చేసిన ఏదేని నియమము, లేక

(ii) భారత సంవిధానపు 309వ అనుచ్ఛేదమునకు గల వినాయింపు క్రింద చేయబడిన లేక 313వ అనుచ్ఛేదము క్రింద కొనసాగించబడిన ఏదేని నియమము,-

క్రింద మరియు దాని ననుసరించి జరిపిన పరిశీలన అని అర్థము.

(బి) "పరిశీలనా ప్రాధికారి" అనగా శాఖాపరమైన పరిశీలన జరుపుటకు కేంద్ర ప్రభుత్వముచే లేక ఆ ప్రభుత్వమునకు అధీనస్థమైన ఎవరైన అధికారి లేక ప్రాధికార సంస్థచే నియమితుడైన అధికారి లేక ప్రాధికారి అని అర్థము. ఈ పదబంధపరిధియందు అట్టి పరిశీలన జరుపుటకు తత్సమయమున అమలులోనున్న ఏదేని శాసనము లేక నియమము ద్వారా లేక దాని క్రింద అధికారమొసగబడిన ఎవరేని అధికారి లేక ప్రాధికారి చేరియుందురు;

(సి) "నిజాయితీ లేకుండుట" అను పదబంధ పరిధిలో లంచగొండితనము లేక అవినీతి చేరియుండును.

5వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన అధికారములను వినియోగించుటకై ప్రాధికార మొసగుటకు కేంద్ర ప్రభుత్వ అధికారము.

4. (1) ఏదేని శాఖాపరమైన పరిశీలన నిమిత్తము, ఏదేని వ్యక్తుల తరగతి లేక వర్గమును సాక్షులుగా సమను చేయుట లేక ఏదేని వ్యక్తుల తరగతి లేక వర్గము నుండి ఏదేని దస్తావేజును తెప్పించుట ఆవశ్యకమని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడినయెడల, తాము రాజపత్రములో అధిసూచన చేయు ద్వారా, అట్టి తరగతి లేక వర్గమునందలి ఎవరేని వ్యక్తి విషయములో, 5వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన అధికారమును వినియోగించుటకు పరిశీలనా ప్రాధికారికి ప్రాధికారమొసగవచ్చును మరియు అందుమీదట పరిశీలనా ప్రాధికారి శాఖాపరమైన పరిశీలన యొక్క ఏ దశలోనైనను అట్టి అధికారమును వినియోగించవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) ద్వారా కేంద్ర ప్రభుత్వమునకు ఒసగబడిన అధికారమును, ఎవరిపై శాఖాపరమైన పరిశీలన జరుపబడుచున్నదో ఆ వ్యక్తికి సంబంధించి నియామకపు ప్రాధికార సంస్థ కంటె తక్కువ కానటువంటి, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ విషయమున నిర్దిష్టపరచునట్టి ప్రాధికారిచే కూడా వినియోగించబడవచ్చును.

సాక్షులను హాజరగునట్లును దస్తావేజులను దాఖలగునట్లును చేయుటకు పరిశీలనా ప్రాధికారికి ప్రాధికారము నొసగు అధికారము. 1908 లోని 5.

5. (1) (ఇటు తరువాత "ప్రాధికృత పరిశీలనా ప్రాధికారిగా" పేర్కొనబడిన) 4వ పరిచ్ఛేదము క్రింద ప్రాధికృతుడైన ప్రతి ఒక పరిశీలనా ప్రాధికారికి, ఈ క్రింది విషయములకు సంబంధించి, ఏదేని దావా విచారణ చేయునపుడు, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద సివిలు న్యాయస్థానమునందు నిహితమైయున్నట్టి అధికారములే ఉండును, అవేవనగా:-

(ఎ) ఎవరైన సాక్షిని సమనుచేసి హాజరగునట్లు చేయుట మరియు అతనిని ప్రమాణము చేయించి పరీక్షించుట;

(బి) సాక్ష్యముగా దాఖలు చేయదగు ఏదేని దస్తావేజును గాని ఇతర సామగ్రిని గాని ప్రకటించవలసినదిగాను దాఖలు చేయవలసినదిగాను అపేక్షించుట;

(సి) ఏదైన న్యాయస్థానము లేక కార్యాలయము నుండి ఏదైన పబ్లికు రికార్డును అభ్యర్థించుట.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికినీ, ప్రాధికృతుడైన పరిశీలనా ప్రాధికారి, భారత రిజర్వు బ్యాంకును, భారత స్టేటు బ్యాంకు (అనుబంధ బ్యాంకుల) చట్టము, 1959 లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (కె)లో నిర్వచించబడిన ఏదైన అనుబంధ బ్యాంకును లేక బ్యాంకింగు కంపెనీల (సంస్థల ఆర్జన మరియు బదిలీ) చట్టము, 1970 లోని 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ఏదైన తత్సమానమైన క్రొత్త బ్యాంకును,–

1959 లోని 38. 1970 లోని 5.

(ఎ) భారత రిజర్వు బ్యాంకు, భారత స్టేటు బ్యాంకు, అనుబంధ బ్యాంకు లేక తత్సమానమైన క్రొత్త బ్యాంకు గోపనీయమైనవిగా క్లెయిము చేయు ఏవేని లెక్కల పుస్తకములను గాని ఇతర దస్తావేజులను గాని దాఖలు చేయవలసినదని, లేక

(బి) అట్టి ఏవేని పుస్తకములను లేక దస్తావేజులను శాఖాపరమైన పరిశీలనా చర్యలకు సంబంధించిన రికార్డులో భాగముగా చేయవలసినదని, లేక

(సి) అట్టి ఏవేని పుస్తకములు లేక దస్తావేజులు దాఖలు చేయబడినచో దాని సమక్షమున ఎవరేని పక్షకారుకు లేక ఎవరేని ఇతర వ్యక్తికి వాటి తనిఖీకై ఈయవలసినదని,

బలవంతపెట్టరాదు.

(3) ఎవరేని సాక్షిని హాజరుపరచుటకై లేక ఏదేని దస్తావేజును దాఖలు చేయుటకై ప్రాధికృత పరిశీలనా ప్రాధికారి జారీచేసిన ప్రతి ఆదేశికను, అది ఎవరి అధికారిత స్థానిక పరిమితులలో తామీలు చేయబడనున్నదో లేక అమలుపరచబడనున్నదో ఆ సాక్షి లేక ఇతర వ్యక్తి ఏ జిల్లా న్యాయాధీశుని స్థానిక అధికారితా పరిధిలో సాధారణముగా నివసించుచున్నాడో లేక ఏ పనినైనను చేయుచున్నాడో లేక లాభము పొందుటకై స్వయముగా పనిచేయుచున్నాడో, ఆ జిల్లా న్యాయాధీశుని ద్వారా తామీలు చేయవలెను మరియు అమలుపరచవలెను, ఏదేని అట్టి ఆదేశికకు సంబంధించిన అవిధేయతపై ఏదేని చర్యతీసికొను నిమిత్తము, అట్టి ప్రతి ఆదేశికను జిల్లా న్యాయాధీశుడు జారీచేసిన ఆదేశికగా భావించవలెను.

(4) ఈ చట్టము క్రింద ఏదేని శాఖాపరమైన పరిశీలన జరుపు ప్రతి ప్రాధికృత పరిశీలనా ప్రాధికారి, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 లోని పరిచ్ఛేదములు 480 మరియు 482ల నిమిత్తం ఒక సివిలు న్యాయస్థానముగా భావించబడవలెను.

1898లో 5.

5వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన అధికారములు వినియోగించదగు రాజ్యక్షేత్రపు హద్దులు.

6. 5వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన అధికారములను వినియోగించు నిమిత్తము, ప్రతి ఒక ప్రాధికృత పరిశీలనా ప్రాధికారి యొక్క రాజ్యక్షేత్రాధికారితా పరిధి ఈ చట్టము వర్తించు రాజ్యక్షేత్రపు హద్దులకు విస్తరించును.

నియమములను చేయుటకు అధికారము.

7. (1) కేంద్ర ప్రభుత్వము, ఆధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటకు నియమములను చేయవచ్చును.

(2) కేంద్ర ప్రభుత్వము, ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి నియమమును, దానిని చేసిన పిమ్మట వీలైనంత శీఘ్రముగ, పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు, దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినముల కాలావధి ఒకే అధివేశనములో గాని లేక రెండు లేక అంతకు మించి వరుసగా వచ్చు అధివేశనములలో గాని చేరియుండవచ్చును. పైన చెప్పిన అధివేశనమునకు లేక వరుసగావచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదైన మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమము చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటుపిమ్మట ఆ నియమము అట్లు మార్పుచేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారంగా ప్రభావరహితమైనదగును, అయినప్పటికిని, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము క్రింద చేసి యుండిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

*****